జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - వర్కింగ్ ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 8-12-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 187 పేజీలు: 8 వెల : రూ.7

## పండుగలా..

* విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ఆహ్వానం * ప్రగతికార్డుల పంపిణీ * తల్లిదండ్రులకు క్రీడాపోటీలు * పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతికే ఆత్మీయ సమావేశాలు
* రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

# మెగా టీచర్స్ పేరెంట్స్ మీట్

**శ్రీకాకుళం, డిసెంబర్7 (వార్త):** పండగ వాతావరణంలో ఆత్మీయ సమావేశం, మధుర స్మృతిలా నిలిచిపోయేలా పేరెంట్స్ మీటింగును ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం కోటబొమ్మాళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలసి సరస్వతి దేవి విగ్రహానికి, జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. పేరెంట్స్ కమిటీ సమావేశాలలో తల్లితండ్రులు భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. తల్లిదండ్రులు విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. తెలివితేటలు, విద్యను ఎవ్వరు తీసుకోలేరని పేర్కొన్నారు. 1995లో చంద్రబాబునాయుడు సీఎం అయిన తరువాత విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రాథమిక పాఠశాల నుంచి వైద్య విద్య అందుబాటులో ఉండేలా నిర్ణయం చేపట్టారన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న తొలి ప్రాధాన్యతను విద్యకి ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వం అవగాహన లోపంతో పాఠశాలల నిర్వహణ నిర్వీర్యం చేసిందని, పాఠశాలలే లేకుండా ఎత్తేసారని తెలిపారు. జన్మభూమి - 2 ద్వారా విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వారు వచ్చి విద్యకు చేయూత నిచ్చేందుకు ముందుకు వస్తున్నారన్నారు. టెక్నాలజీ ఎంత ఉపయోగం పడుతోందో అంత అనర్ధాలకు దారి తీస్తుందన్నారు. మాదకద్రవ్యాల వలన పిల్లల భవిష్యత్ నాశనం అవుతుందన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు



అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ గా నేను ఈ స్థాయిలో ఉండడానికి నా తల్లిదండ్రులు పాత్ర కీలకమన్నారు. పిల్లల ఆశయాలను అమలులోకి తేవాలంటే తల్లిదండ్రులు భాగస్వామ్యం తప్పనిసరి అన్నారు.

పిల్లల దినచర్య పై తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరిచి, నాణ్యమైన విద్యను అందించేందుకు తీసుకోవలసిన అవసరమైన చర్యలను విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చర్చించుకోడానికి 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం' సరైన వేదికన్నారు. కార్యక్రమంలో ముగ్గుల పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమ్మతులు కైవసం చేసిన వారికి మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ తో కలిసి బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజు స్కూల్ ప్రగతి నివేదికను వివరించారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి, మండల ప్రత్యేక అధికారిణి గడేమ్మ, వైశ్య సంఘ రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, కళ్లి నాగయ్య రెడ్డి, లక్ష్మణ రెడ్డి, కింజారాపు హరిప్రసాద్, వెల్లమల కామేశ్వరరావు, బోయన రమేష్, బోయన గోవిందరాజులు, ఎస్ఎంసి చైర్మన్ బోయిన వెంకట రమణ, మాజీ ఎంపిపి వెలమల విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


## శిక్షకుడి అరెస్టు

* డీఎస్పీ సీహెచ్ వివేకానంద

**శ్రీకాకుళం క్రైం, డిసెంబరు 7(వార్త):** యువకులపై దాడి చేసిన ఘటనలో ఆర్మీకాలింగ్ సంస్థ నిర్వాహకుడు బీవీ రమణపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద తెలిపారు. శనివారం శ్రీకాకుళంలోని డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని నిర్వాహకుడు చితకబాదిన ఘటన వీడియో బయటకు వచ్చిందన్నారు. ఆ విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఈ ఘటనపై సీఐ కె.పైడపునాయుడు, వన్‌టౌన్ ఎస్ఐ ఎం.హరికృష్ణతో విచారణ చేయించామని తెలిపారు. ఆ సంస్థ నిర్వాహకుడు బి.వి.రమణను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని, ఏడు రోజులు రిమాండ్‌ను న్యాయమూర్తి విధించారన్నారు. రమణను జైలుకి తరలించామని చెప్పారు. ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థలో చదువుతున్న విద్యార్థులు వేరే కళాశాల గుర్తింపుపై చదువుతున్నారన్నారు. ఈవిషయమై డీఈవోకు లేఖ రాశామన్నారు. సమావేశంలో శ్రీకాకుళం సీఐ కె.పైడపునాయుడు, వన్‌టౌన్ ఎస్సై ఎం.హరికృష్ణ పాల్గొన్నారు.



## మా మంచి మనీషికి అశ్రునివాళి




మానవత్వం పెద్దరికం మూర్తిభవించిన మహోన్నత వ్యక్తిగా
క్రమశిక్షణకు, మంచికి మారుపేరుగా
తన విద్యార్థులను ఉన్నత స్థానాల్లో చూసిన ఉపాధ్యాయుడుగా
అందరి హృదయాల్లో ఆప్తుడుగా పేరుపొందిన మీకు అశ్రునివాళి.
విశ్రాంత ఉపాధ్యాయులు ఉద్యోగులు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పది గంటలకు
పోలాకి శాఖ గ్రంథాలయం ప్రాంగణంలో సంతాప సభ నిర్వహించబడును.

### కీ.శే. యారబాటి వాసుదేవరావు గారు

పెద్దకర్మ: డిసెంబర్ 9, ౨౦౨౪
వెదుళ్లవలస గ్రామం
పోలాకి మండలం

**కుటుంబ సభ్యులు**
భార్య: యారబాటి చిన్నమ్మడు
కుమారులు - కోడళ్లు
వేణుగోపాల్ - రమాదేవి
ప్రవీణ్ కుమార్ - లావణ్య

**మనవలు, మనవరాళ్లు**
హేమశ్రీ
నిర్గుణ్
ప్రేరణ
శ్యాందర్పణ్

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ



**మందస, డిసెంబరు 7(వార్త):** మందస మండలంలోని బుడారిసింగి పంచాయతీ పాతకోటలో శుక్రవారం రాత్రి కొట్లాట జరిగింది. దాడిలో అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలైన భగవాన్ బిస్వాల్, బుయ్య తుంబనాథం, మహిళలు గాయపడ్డారు. వీరిని హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స జరుగుతోంది. పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా బాధితులను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. సంఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, జీకే నాయుడు ఉన్నారు.

# పిల్లల ప్రవర్తనని తల్లిదండ్రులు గమనించాలి

### * మాదక ద్రవ్యాలు సమాచారాన్ని 1972 నెంబరుకు తెలియజేయండి * ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి





**శ్రీకాకుళం, డిసెంబర్ 7 (వార్త):** చదువుకుంటున్న పిల్లల ప్రవర్తనని తల్లిదండ్రులు ప్రతి రోజు కనిపెడుతూ ఉండాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి సూచించారు. గుజరాతీపేటలో స్థానిక అందవరపు వరహా నరసింహం (వరం) హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులు చదువుతున్నది లేనిది తెలుసుకోవచ్చన్నారు. మనం చదువుకున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఉండేవి కాదన్నారు. పాఠశాలలో విద్యార్థుల ప్రవర్తన వారి నడవడిక చదువు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన ఉండాలన్నారు. ప్రస్తుత సమాజంలో 15 నుంచి 30 సంవత్సరాల వయసు గల యువకులు ఎక్కువగా గంజాయి, డ్రగ్స్ వాడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మానసిక నియంత్రణ కోల్పోయి నేర ప్రవృత్తి వైపు మరలుతున్నారన్నారు. గంజాయి మాదకద్రవ్యాలు అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఈగల్ అనే టాస్క్ ఫోర్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మీ పరిసరాలలో గంజాయి క్రయ విక్రయాలు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారిపేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్లు వలన విషయ పరిజ్ఞానం తెలియడంతో పాటు అనర్థాలు కూడా చాలా ఉన్నాయని గ్రహించి విద్యార్థులు మంచి కోసం మాత్రమే మొబైల్ ఫోన్లు వాడాలని సూచించారు. తల్లి, తండ్రి, గురువు దైవం లాంటి వారు చెప్పిన మంచి మాటలు శ్రద్ధగా విద్యార్థులు వినాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు, టగ్గా ఫోరు క్రీడాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ వివేకానంద, వైస్ ప్రిన్సిపాల్ రామనాథరావు, అందవరపు సంతోష్ కుమార్, ప్రసాద్‌రావు, టూటౌన్ సీఐ ఈశ్వర రావు, ఎస్ఐ సంతోష్, స్కూలు మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన శిస్టు గోపి



**పలాస, డిసెంబర్ 7 (వార్త):** తాడేపల్లిలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నివాసంలో కాశీబుగ్గ మున్సిపాలిటీ అధికార ప్రతినిధి శిస్టు గోపి కలిశారు. వైసీపీ బలోపేతానికి మరింతగా కృషి చేయాలని, కార్యకర్తలకు అండగా ఉండాలని దిశానిర్దేశం చేశారని గోపి తెలిపారు.

## బాగా చదివి ఉన్నతులుగా ఎదగాలి



**పలాస, డిసెంబర్ 7 (వార్త):** పలాసలోని ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. డాక్టర్ దుర్గారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన మెరుగుపడిందన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతులుగా ఎదగాలని కోరారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువతతోనే దేశ భవిత


### * పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష * ఘనంగా శ్రీ పవనపుత్ర సేవా సంస్థ 6వ వార్షికోత్సవం






**మందస, డిసెంబర్ 7(వార్త):** దేశభవిష్యత్తును మార్చగలిగే శక్తి యువతకుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలంలోని హరిపురంలోని శాతవాహన కళాశాలలో నిర్వహించిన శ్రీపవనపుత్ర సేవా సంస్థ ఆరో వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా గౌతు శిరీష మాట్లాడుతూ శ్రీపవనపుత్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శప్రాయం కొనియాడారు. సంస్థ తరపున ఆపదలో ఉన్న వాళ్ళకి రక్తాన్ని అందించడంతో ఎందరో ప్రాణాలు కాపాడుతున్నాయన్నారు. శ్రీపవనపుత్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో గత 6 సంవత్సరాలుగా ప్రమాదాలకు గురైన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం, గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం, జిల్లాస్థాయిలో విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించడం, సమస్యలపై అవగాహన ర్యాలీలు నిర్వహించడం పట్ల ప్రశంసల వర్షం కురిపించారు. యువకులు దేశ భవిష్యత్తును మార్చగలరని, అటువంటి యువత విద్యార్థి దశ నుంచే సేవ భావాన్ని అలవర్చుకునేలా చేయడం భావి తరాలకు ఆదర్శప్రాయం అన్నారు. అనంతరం డిగ్రీ ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.కృష్ణమూర్తి, ఎం.జె.పి పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముంజేటి పాపారావు, కళాశాల డైరెక్టర్ వై.కిషోర్ కుమార్, కొంచాడ సత్యవీర్, కళాశాల ఏ.ఓ. బి.శివ, ఇంటర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ బి.దుదిష్టి నాయుడు, ఎం.భాస్కరరావు, పవనపుత్ర సేవా సంస్థ అధ్యక్షుడు ఆసపన్న బాలరాజు, సభ్యులు బిల్లింగి ప్రకాష్ రావు, కొల్లి ఫాల్గుణరవు, హనుమంతు జనార్ధన్, రుంకు తారకేశ్వరరావు, పాలక్ సురేష్, పైల చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, ఎం.నవీన్, పి.వీరస్వామి, కె.బాలు, ఎన్.గోవింద్ పాల్గొన్నారు.

## వీధి దీపాలకు మరమ్మతులు




**పలాస, డిసెంబర్7 (వార్త):** 14వ వార్డు సుభద్రానగర్, గున్నేశ్వర నగర్ వీధితో పాటు జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో వీధి దీపాలు వెలగడం లేదని, సరిచేయాలని వాకర్స్ ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌తో పాటు కౌన్సిలర్ బెల్లాల శ్రీను దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మున్సిపల్ సిబ్బంది వచ్చి కొత్త లైట్లను వేశారు.

## ఘనంగా అయ్యప్ప సన్ని పూజ



**పలాస, డిసెంబర్ 7 (వార్త):** పట్టణంలోని దత్త అయ్యప్ప సన్నిధానం స్వాములు శనివారం ఘనంగా సన్ని పూజ నిర్వహించారు. గురుస్వామి కొండే నరసింహ ఆధ్వర్యంలో 50 మంది అయ్యప్ప దీక్షాధారులు ఈ పూజలో పాల్గొన్నారు. అనంతరం శబరిమలకు బయలుదేరివెళ్లారు. పూజా కార్యక్రమంలో స్వాములు గణప అప్పారావు, దుబ్బ రాజగోపాల్, కొండే తిరుపతి, పొలారి పాపారావు, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నల్ లెండింగ్‌కే మొదటి ప్రాధాన్యత

### * ఏపీఎం పైడి కూర్మారావు

**మందస, డిసెంబరు 7(వార్త):** మహిళా సంఘాలు ఇంటర్నల్ లెండింగ్ కు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని వెలుగు ఏపీఎం పైడి కూర్మారావు సూచించారు. మందస మండలంలోని పిడిమందస గ్రామ సంఘంలో మధ్య గ్రామం స్వయం సహాయక సంఘ పుస్తక నిర్వహణను పరిశీలిస్తూ మాట్లాడారు. సేవింగ్ ఖాతాలలో నిధులను సభ్యురాలి అవసర మేరకు సంఘం తీర్మానం ఆధారంగా పొదుపు నుంచి అప్పులు ఇచ్చుకుని తిరిగి వాయిదాల ప్రకారం వడ్డీతో సహా సంఘం ఖాతాకు జమ చేసుకోవాలని సూచించారు. పంచ సూత్రాలు పాటిస్తున్న మంచి సంఘాలలో వ్యక్తిగతంగా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న మహిళలకు బ్యాంకులలో వ్యక్తిగతంగా ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్ రుణాలు ఇప్పించాలని తెలిపారు. మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మంచి ప్యాకింగ్ బ్రాండింగ్ నిర్ణయించుకొని వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడానికి డిజిటల్ కామర్స్ కోసం ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి.వో.ఏ. లక్ష్మీకాంతం, క్లస్టర్ కోఆర్డినేటర్ స్వామినాయుడు, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు, గ్రామ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## బారువ ఎస్ఐగా హరిబాబునాయుడు



**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 7(వార్త):** బారువ పోలీసు స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా హరిబాబునాయుడు బాధ్యతలు స్వీకరించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా ఫిర్యాదులు, వారి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎస్సైనకు సూచించారు.

## ఎస్పీని కలిసిన సుడా చైర్మన్ రవి



శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ కొరికాన రవి కుమార్ శనివారం ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్‌ను ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం డీఎస్పీ సి.హెచ్. వివేకానంద పాల్గొన్నారు.

## 800 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం

**మందస, డిసెంబర్ 7(వార్త):** మందస మండలంలోని కొండలోగాం పంచాయతీలో గల పట్టులోగాం సమీపంలో తోటల్లో 800లీటర్ల పులిసిన బెల్లం ఊటలను ఎక్సైజ్, ప్రొహిబిషన్ సోంపేట కార్యాలయం శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ కె.బేబి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో నాటుసారా తయారీకి వినియోగించే ప్లాస్టిక్ డ్రమ్ములు, ఇతర సామాగ్రిని కూడా స్వాధీనం చేసుకుని, పులిసిన బెల్లం ఊటలను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## 30 మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్టు



**ఇచ్చాపురం, డిసెంబర్7 (వార్త):** ఒడిశా సున్నపురంకి చెందిన వాసుపల్లి పితంబరం అనే వ్యక్తి మద్యం బాటిళ్లు తరలిస్తుండగా డొంకురు సముద్ర తీరంలో శనివారం రాత్రి పట్టుకుని అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్ ఐ ఈమంది శ్రీనివాసరావు చెప్పారు. 30 నిబ్ బాటిళ్లను సీజ్ చేశామన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది మధు, కిరణ్ పాల్గొన్నారు.

## అమృత కలశం సరుకులు పంపిణీ



**వంగర, డిసెంబర్ 7 (వార్త):** కొప్పరవలసలో సత్యసాయి సేవా కమిటీ ద్వారా శనివారం అమృత కళశం పథకం ద్వారా ఏడుగురు దివ్యాంగులు, వృద్ధులకు నెలకు సరిపడే నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పది కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక లీటరు నూనె, కేజీ బంగాళదుంపలు, కారం, పసుపు, పేస్ట్, సబ్బు తదితర తొమ్మిదిర రకాల సరుకులను అందజేశారు. కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు సాదెం వెంకటరమణ, సొంగ రాంబాబు, సొంగ అప్పలనరసమ్మ, చీమల రాజేశ్వరి, బొద్దూరు గౌరు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ఇచ్ఛాపురం, డిసెంబర్7 (వార్త):** ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఇచ్ఛాపురం నియోజవర్గం నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మానవ హక్కులు వాటి పరిరక్షణ, యువత మాదక ద్రవ్య దుర్వినియోగం యొక్క పరిణామాలు, సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇచ్ఛాపురం ప్రధాన సమస్యలు అభివృద్ధి అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఇచ్ఛాపురం నియోజకవర్గం ప్రెసిడెంట్ డి.కృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలు గవర్నమెంట్ బాలుర జూనియర్ కళాశాల, గవర్నమెంట్ బాలికల జూనియర్ కళాశాల, స్వర్ణ భారతి డిగ్రీ కళాశాల, స్వర్ణ భారతి జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో అరుణ్ కుమార్ బెహరా, ఆర్.రాజు (ప్రభుత్వ జూనియర్ కళాశాల), బి.జమున, కె. రేణుక, స్వీటీ పండా (ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల) సిహెచ్. హాసిని, కే కుసుమ, నమిత గజపతి (స్వర్ణ భారతి జూనియర్ కళాశాల), దేవి బెహరా, నికిత సహని (భారతి డిగ్రీ కళాశాల) విజేతలుగా నిలిచారు. వీరికి ఈనెల 10న బహుమతులు అందజేస్తామని కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.సి.పూరి, తులసిరావు, స్వర్ణ భారతి చైర్మన్ తులసీదాస్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.సదయ్య, జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ బి.శంకర్‌రావు ఉపాధ్యాయులు రజని కుమారి, కిరో దేవి, నారాయణ రావు, బాపూజీ, సందీప్ పాల్గొన్నారు

## వసతి గృహాల మరమ్మతులకు రూ.33 లక్షలు

**ఆమదాలవలస, డిసెంబర్ 7 (వార్త):** ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రభుత్వ భవనాలలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తులకు రూ.39.33 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులు మంజూరు చేసినందుకు గాను సీఎం చంద్రబాబుకు, సోషల్ వెల్ఫేర్, సచివాలయం, వాలంటరీ వ్యవస్థ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయులకు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ల తొలగింపు దారుణం



**ఆమదాలవలస, డిసెంబర్ 7 (వార్త):** కాంట్రాక్టు మెడికల్ హెల్త్ అసిస్టెంట్లని తొలగించడం దారుణమని ఏపీ కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ అసోయేషన్ శ్రీకాకుళం జిల్లా శాఖ ఖండించింది. 20 సంవత్సరాలు పని చేస్తున్న వారికి ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లాలో 123 మంది పనిచేస్తున్నారని, ఈ చర్య వల్ల వీరంతా రోడ్డున పడ్డారన్నారు. తక్షణం వీరందరినీ మళ్లీ తీసుకోవాలని, లేకుంటే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇటువంటి నిర్ణయం తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఆలోచన చేసి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## విద్యార్థులు సామాజిక బాధ్యతతో ఉండాలి

**శ్రీకాకుళం, డిసెంబర్ 7(వార్త):** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం శ్రీకాకుళం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వీక్షిత్ భారత్ క్విజ్ కార్యక్రమంలో డైరెక్టర్ ఆచార్య బాలాజీ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వీక్షిత్ భారత్ అన్ని పోటీల్లో చురుకుగా పాల్గొని భావి భారత అభివృద్ధి భాగం కావాలని, మానసిక వికాసం, వ్యక్తిత్వం వికాసం పెంపొందించుకోవాలని కోరారు. డీన్ మోహన్ కృష్ణ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత, సమాజ బాధ్యత, సమాజ శ్రేయస్సు పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామకృష్ణ ముని,డీన్ మోహన్ కృష్ణ చౌదరీ, డీన్ వెల్ఫేర్ గేదెల రవి, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వి. సింహాచలం,డాక్టర్ జి.ఈశ్వర్ రావు, అధ్యాపకులు డాక్టర్ రాకోటి శ్రీనివాసరావు, నెహ్రూ యువ కేంద్రం యూత్ వాలంటీర్ రౌతు సుమతి మోహన్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉత్సాహంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్



**ఇచ్ఛాపురం, డిసెంబర్7 (వార్త):** ఇచ్ఛాపురం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు ఎంఈఓ కురమాన అప్పారావు మండల తహసిల్దార్ వెంకటరావు, ఎంపీడీవో కె రామారావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, స్పెషలాఫీసర్ జగన్మోహనరావు పాల్గొన్నారు. పాఠశాలకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాలలోని విద్యార్థుల ప్రగతి పత్రములను తల్లిదండ్రులకు చూపించి తమ పిల్లల యొక్క అభ్యసన తీరును తెలియపరిచారు. విద్యార్థుల తల్లింద్రులకు వివిధ పోటీలు నిర్వహించి వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా కానుకలు అందజేశారు.

### విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి



**వంగర, డిసెంబర్ 7 (వార్త):** విద్యార్థుల బంగారు భవిష్యత్ ఉపాధ్యాయులు, తల్లితండ్రుల చేతుల్లోనే ఉందని ఎంపీపీ ఉత్తరవల్లి సురేష్ ముఖర్జీ అన్నారు. శనివారం ఆయన వంగర మండలంలోని వంగర కస్తూరీబా బాలికల గురుకుల కాలేజీ, మడ్డువలస డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల కాలేజీల్లో ముఖ్య అతిథిగా ఎంపీపీ సురేష్ ముఖర్జీ పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ప్రసంగించారు. వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ డి.ధర్మరాజు, హెచ్ఎం ముద్దాడ రమణమ్మ, ఎస్సై షేక్ శంకర్, అరసాడ హైస్కూల్లో టీడీపీ నాయకులు లచ్చుభుక్త కృష్ణమూర్తి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు లచ్చుభుక్త కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మజ్జి వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. మడ్డువలస డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల మహిళా కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అవార్డు గ్రహీత జయప్రకాష్, ఎంఇఓ వై దుర్గారావు, వైద్యాధికారి సిహెచ్ దయానా, ఈఓపిఆర్‌డి కెల్ల రామారావు, ఏఎస్ఐ ప్రసాద్, కేజీబీవీ కాలేజీ ప్రిన్సిపాల్ బొరోతు రోహిణి, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోటేశ్వరరావు అన్నారు. శనివారం ప్రియగ్రహారంలోని గరిమెల్ల సత్యనారాయణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పాఠశాల ప్రాంగణమే అభివృద్ధికి పునాది అవుతుందన్నారు. అదనపు ప్రధానోపాధ్యాయులు పి అరుణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమం ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.రామకృష్ణ, పి.శివప్రసాద్, పి.గౌరీ శంకర్, జివన్ మూర్తి, కె.గోపి, బి.రామారావు, ఉప చైర్ పర్సన్ యాబాజి హేమలత, ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్




**పలాస, డిసెంబర్ 7 (వార్త):** ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ ముందుండాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలు కార్పోరేట్ పాఠశాల దీటుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు ఫెయిల్యూర్ వస్తే కుంగిపోకూడదని, విజయం వచ్చే వరకూ కృషి చేయాలన్నారు. పాఠశాలల అభివృద్ధికి పూర్వవిద్యార్థుల సహకారం అభినందనీయమన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఆర్డీఓ వెంకటేష్, ప్రత్యేక అధికారి డాక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు, ఎంపిడిఓ ఎన్.వసంతకుమార్, ఎంఇఓలు సీహెచ్ శ్రీనివాసరావు, సత్యం, పాఠశాల హెచ్ఎం చిన్నం నాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, స్కూల్ కమిటీ చైర్‌పర్సన్ జి.రాధ, పూర్వ విద్యార్థులు డాక్టర్ రాజ్ కుమార్, అగ్గున మేఘన, కణితి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు లొడగల కామేశ్వరరావు, పెంట ఉదయ్ శంకర్, చంద్రశేఖర త్యాడీ తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలతో కూడిన విద్యను అందించండి




**పోలాకి, డిసెంబర్ 7(వార్త):** సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే నైతిక విలువలు కలిగే విద్య అందించాలని సామాజిక కార్యకర్త, విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ ముఖ్య సలహాదారు దుబ్బ

# ఉత్తమ విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 7 (వార్త):** విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని 31వ డివిజన్ టీడీపీ ఇన్చార్జి విభూతి సూరిబాబు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను సూరిబాబు, ప్రధాన ఉపాధ్యాయులు పార్వతి, విద్యా కమిటీ చైర్ పర్సన్ దివ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ వైస్ చైర్‌పర్సన్ వెంకట దేవి, ఉపాధ్యాయులు శ్రుతి, వాణీ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు వినియోగించవద్దు
### ఎక్సైజ్ సీఐ కె.బేబి

**మందస, డిసెంబరు 7(వార్త):** మాదక ద్రవ్యాలు ఎట్టి పరిస్థితుల్లో వినియోగించవద్దని ఎక్సైజ్, ప్రొహిబిషన్ సీఐ కె.బేబి పిలుపునిచ్చారు. మందస మండలంలోని కొండలోగాం పంచాయతీలో శనివారం అవగాహనా సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో నాటుసారా తయారీ, అమ్మకాలు సాగుతున్నాయని, వీటిని మానుకోవాలని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలతో జీవితం నాశనమవుతుందన్నారు. ప్రస్తుతం అమలవుతున్న చట్టాలు కఠినంగా ఉన్నాయని, మాదక ద్రవ్యాలు రవాణా, అమ్మకం, వినియోగం నేరమన్నారు. నిరంతర నిఘా కొనసాగుతోందని, అటువంటి వారిని గుర్తించడం జరుగుతోందన్నారు. పట్టులోగాంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకుని, చదివితే బాగుపడతారన్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఉంచి ఆశలను నిజం చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం గున్న రామకృష్ణ, టాస్కోర్స్ పలాస సీఐలు మల్లికార్జునరావు, వేణు, సోంపేట ఎస్ఐ జాన్ ప్రసాద్, మార్కారావు, ఉమాపతి, కూర్మనాయకులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## వ్యవసాయ పరిశోధన సలహా మండలి సభ్యుడిగా కోత మధు



**సంతబొమ్మాళి, డిసెంబర్ 7(వార్త):** ఎంజీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 54వ వ్యవసాయ శోధన, సలహా మండలి సభ్యుడిగా సంతబొమ్మాళి మండలం కోటపాడుకి చెందిన అభ్యుదయ రైతు కోత మధుసూదనరావును ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మేరకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం గుంటూరు కార్యాలయం నుండి నియామక పత్రాన్ని శనివారం ఆయన అందుకున్నారు. దీనిపై కోత మధుసూదనరావు మాట్లాడుతూ, నన్ను ఎంపిక చేసినందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడికి, డైరెక్టర్ డా.సత్యన్నారాయణ, కేవీకే కో ఆర్డినేటర్ డా.భాగ్యలక్ష్మి, జేడీ ఇతర వ్యవసాయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎర్రన్న విద్యా సంకల్పం.. బుక్స్ ర్యాక్స్‌ని వియోగించుకోండి

### ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



**పాతపట్నం, డిసెంబర్ 7 (వార్త):** కేంద్ర మాజీ మంత్రి, దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు పేరిట ఆయన కుమారుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించిన ఎర్రన్న విద్యా సంకల్పాన్ని యువకులంతా సద్వినియోగం చేసుకోవాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువత ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవడంలో రామ్మోహన్ నాయుడు చేస్తున్న కృషిని ప్రశంసించారు. పాతపట్నం మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో ఎర్రన్న విద్యా సంకల్పం పోటీ పరీక్షల బుక్స్ ర్యాక్‌ను శనివారం ఆవిష్కరించారు. ఇందులో భాగంగా ముందుగా జాతీయ గ్రంథాలయ శాస్త్ర పితామహులు ఎస్ఆర్ రంగనాథన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం దివంగత నాయకులు కింజరాపు ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ... ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా యూపీఎస్సీ, గ్రూప్ 1, గ్రూప్ 2, డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్స్, రైల్వే, బ్యాంకింగ్, ఎస్ఎస్సీ తదితర పోటీ పరీక్షలకు సంబంధించి దాదాపు 120 పుస్తకాలతో బుక్స్ ర్యాక్‌ను పాతపట్నం యువతకు అందించడం ఆనందకరమన్నారు. జిల్లాలో 2వ కేంద్రంగా పాతపట్నాన్ని ఎంపిక చేయడంతో వెంటనే ప్రారంభోత్సవం చేయడం కూడా గొప్ప ఆలోచనని పేర్కొన్నారు. జిల్లాలోని యువత ఉద్యోగ సాధనలో తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఇటువంటి గొప్ప కార్యక్రమానికి రూపకల్పన చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును ప్రత్యేకంగా అభినందించారు. యువత భవిష్యత్తుపై ఉన్నత కలల గనాలని, వాటిని సాకారం చేసుకోవడానికి కూడా ఉన్నతంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బురిడి కుమార రాజు, డెప్యూటీ లైబ్రేరియన్ వీవీఈజీఎస్ శంకరరావు, పాతపట్నం గ్రంథాలయ అధికారి కాళ్ల రాజు, మెళియాపుట్టి గ్రంథాలయాధికారి ఆర్.అనురాధ, జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షులు తమిరి వైకుంఠరావు, ఏపీటీఎఫ్ నాయకులు గున్న ప్రసాదరావు, పాతపట్నం గ్రంథాలయం దాతలు డాక్టర్ జి.వేణుగోపాల్, రిటైర్డ్ ఎంపీడీఓ చిరంజీవులు, టీడీపీ మండల అధ్యక్షుడు పైల బాబ్జీ, యువజన విభాగం అధ్యక్షుడు సైలాడ సతీష్, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పారసిల్లి రామరాజు, కోఆర్డినేటర్ మహేంద్ర కళాశాలల అధినేత శాసనపురి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్య బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

### * ఎమ్మెల్యే గొండు శంకర్ * పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ మీటింగ్ * ఆటపాటలతో సందడిగా గడిపిన విద్యార్థులు, తల్లిదండ్రులు



**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్7 (వార్త):** ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నియోజకవర్గంలోని శ్రీకాకుళం బాలికల, బాలుర హైస్కూల్లో, గార, సింగుపురం జడ్పీ హైస్కూల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి వైపు ఒక అడుగు ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో కలయిక అనే కార్యక్రమంలో ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఇది ఒక బృహత్తరమైన కార్యక్రమం అని, ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రజలను భాగస్వామ్యం చేయడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు భాగ్యస్వామ్యం కావడంతో సమాజాభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నిగూఢమైన ప్రతిభను వెలికి తీసి సృజనాత్మకతను జోడించి విద్యార్థిలను ఉన్నతంగా తీర్చిదియడమే లక్ష్యమన్నారు. సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను రూపుమాపడానికి విద్య తోడ్పడుతుందని చెప్పారు. విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా క్రీడల్లోనూ వారిని ప్రోత్సహిస్తే మరిన్ని ఫలితాలు రాబట్ట వచ్చిందని చెప్పారు. పండగ వాతావరణం లో నిర్వహిస్తున్న ఈ సమావేశాలు ప్రభుత్వ పాఠశాల విద్య బలోపేతానికి, బడి బయట విద్యార్థుల సంఖ్య తగ్గించడానికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అనంతరం ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటలు పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు, టిడిపి కార్యకర్తలు, నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతానికే ఆత్మీయ సమావేశాలు

### * నాటి ప్రధాని పీవీ సంస్కరణలే విద్యాభివృద్ధికి దోహదం * ఎమ్మెల్యే రవికుమార్





**పొందూరు, డిసెంబర్ 7(వార్త):** ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం చేసేందుకు ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. నాటి ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు సంస్కరణలే నేడు విద్యాభివృద్ధికి తోడ్పడిందని చెప్పారు. మండలంలోని లోలుగు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో శనివారం నిర్వహించిన తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1994లో బడిబయట ఉన్న బాలికల కోసం కేజీబీవీలు ఏర్పాటుచేశారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో రాష్ట్రంలో కేజీబీవీలు ఏర్పాటయ్యాయని చెప్పారు. ఇవి బాలికల విద్యకు ఎంతగానో తోడ్పటెందన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని వీటిని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మీసాల ధర్మారావు, తహసీల్దార్ వెంకటేష్ రామానుజం, ఎస్ఎంసీ చైర్మన్ కిరణ్ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం

**పలాస, డిసెంబర్ 7 (వార్త):** ఒడిశా నుంచి కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న 118 కేజీల గంజాయిని సోంపేట రైల్వే స్టేషన్లో స్వాధీనం చేసుకున్నామని పలాస రైల్వే పోలీసు స్టేషన్ ఎస్ఐ ఎస్కే షరీఫ్ తెలిపారు. పలాస పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం లైన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ.రవికుమార్ ఆధ్వర్యంలో ఓసిఎం మహాపాత్ర, ఎస్ఐ ఎం మాల్యాద్రి సిబ్బందితో కలిసి సోంపేట రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం 2లో తనిఖీలు చేశామన్నారు. ఒడిశా నుంచి కంచిలి వరకు గంజాయిని తీసుకుని వచ్చి రైల్వే స్టేషన్ నుండి రైలులో బెంగళూరుకు తరలించేందుకు ఇద్దరు వ్యక్తులు సిద్ధంగా ఉన్నారన్నారు. వీరి నుంచి 118 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## సారా విక్రయిస్తే కేసులు

**వంగర, డిసెంబర్ 7(వార్త):** గ్రామాల్లో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసినా, సారా విక్రయించినా కేసులు పెడతామని రాజాం ఎక్సైజ్ సిఐ ఆర్.జై భీం హెచ్చరించారు. శనివారం వంగర మండలంలోని నీలాయవలస గ్రామంలో బెల్ట్ షాపులు, నాటు సారా నియంత్రణపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ జి.మాన్యాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల పరామర్శ

**మందస, డిసెంబర్ 7(వార్త):** మందస మండలంలోని బుడారిసింగి పంచాయతీ పరిధిలోని పాతకోట గ్రామంలో వైయస్సార్ సీపీ, టీడీపీ పార్టీ కార్యకర్తల మధ్య కొట్లాట జరిగింది. వైయస్సార్ సీపీ కార్యకర్తలు దాడి చేశారని టీడీపీ, టీడీపీ కార్యకర్తలు దాడి చేశారని వైయస్సార్ సీపీ ఆరోపించుకుంటున్నాయి. తమ తమ పార్టీ కార్యకర్తలను నాయకులు పరామర్శిస్తున్నారు. వైసీపీ కార్యకర్త కుడమ దాలిబందు గాయపడి హరిపురం ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన తెలుసుకున్న వైసీపీ మండల స్థాయి నాయకులు పరామర్శించారు. ఎంపీపీ డొక్కరి దానయ్య, వైస్ ఎంపీపీ కె.ఆదినారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, జిల్లా కార్యదర్శి దల్లి జానకిరావు రెడ్డి, ఎంపీటీసీ సీర లోకనాథం, గిరిజన విభాగం నాయకుడు సవర బిట్టుబాబు, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సురేష్ కుమార్ పాణిగ్రాహి, పులారి తవిటయ్యలు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



**ఇచ్ఛాపురం, డిసెంబర్7 (వార్త):** ఇచ్ఛాపురం పట్టణంలో శనివారం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ దేవేంద్రరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిబి ట్రక్ ప్రోగ్రాం, ఎల్‌డబ్ల్యూఎస్, గెస్ట్ సిబ్బందితో పాటు ఐసిటిసి కౌన్సెలర్ రాజశేఖర్, మోహన్, వై.రవి కుమార్, రవి, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**మందస, డిసెంబర్7 (వార్త):** క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురు వక్తలు కోరారు. మందస మండలంలోని పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు జరిగాయి. కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం మంచి చదువు సాధించడం మాత్రమే కాకుండా, క్రమశిక్షణతో పాటు తమ గురువులకి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. మందస పట్టణంలోని ఎస్.ఆర్.ఎస్.ఎం. జడ్పిహెచ్ హైస్కూల్లో ఎంఈఓ లక్ష్మణరావు, ప్రధాన ఉపాధ్యాయుడు రవి కుమార్, జనసేన పార్టీ శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ పండా, డుంకురు తిరుపతి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం(బాలికలు)లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ ఎస్.హైమావతి కు ఎస్ఎంసీ చైర్మన్, సభ్యులుకు, పేరెంట్స్ కు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థుల తల్లులకి ముగ్గుల పోటీలు, తండ్రులకి టగ్గాఫోర్ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. శుభదిన్ భోజనాలతో కార్యక్రమాలు ముగిశాయని ప్రిన్సిపాల్ ఎల్.లక్ష్మి తెలిపారు. హరిపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, హరిపురం నందు ప్రధానోపాధ్యాయుడు జి.ఉమారాజ్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిలుపునిచ్చిన మెగా పేరెంట్ టీచర్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రగతి నివేదికను సమావేశంలో తెలియజేస్తూ పాఠశాలలో 6నుండి 12తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. 6గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ లకి ఎంపిక కాగా, 8వ తరగతి నుండి ఎన్ఎంఎంఎస్ కు ఎంపికైన ఇద్దరు విద్యార్థుల్లో అందాల రశ్మిత 180 మార్కులకు గాను 154 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకును కైవసం చేసుకుందని కొనియాడారు. పాఠశాలకు ప్రభుత్వం ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా నిధులు కేటాయించడం ద్వారా విశాలమైన క్రీడా ప్రాంగణము ఏర్పరచుకోగలిగామని, తద్వారా పిల్లలు రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించగలగడం గర్వకారణంగా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ మరియుఅభివృద్ధి కమిటీలు కృషి ఎనలేనిదని కొనియాడారు. మండల అభివృద్ధి అధికారి పి.సూర్యనారాయణరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె.సురేష్ కుమార్ లు మాట్లాడుతూ విశాలమైన ప్రాంగణం, ఆధునిక వసతులతో కూడినట్టి భవన సదుపాయం, నిష్ణాతులైన ఉపాధ్యాయులుతో ఆదర్శ పాఠశాలగా రాణిస్తుందన్నారు. ఎంపీపీ డొక్కరి దానయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.తిరుపతిరావు, సర్పంచ్ జె.పురుషోత్తం, ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ పి.సుబ్రహ్మణ్య శర్మ, వైద్యాధికారి ఎం.సంపతిరావు తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Shaik Sahid, printed at Chodari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Working Editor: Chowdari Pramod, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546